క్లుప్తంగా

భారతీయ విద్యాభవన్స్ విద్యార్థికి సిల్వర్ మెడల్



సిల్వర్ మెడల్ సాధించిన మణిరత్నం

సాక్షి, భీమవరం: స్థానిక భారతీయ విద్యా భవన్స్‌లో ఇంటర్మీడియట్ విద్యార్థి టి.గణేష్ మణిరత్నం ఐర్లాండ్ దేశంలోని లిమెరిక్ నగరంలో జరిగిన అంతర్జాతీయ యూత్ ఆర్చరీ చాంపియన్ షిప్ పోటీల్లో సిల్వర్ మెడల్ గెలుపొందాడు. భారత క్రీడాభివృద్ధి సంస్థ (ఎస్ఏఐ) ద్వారా ఆర్చరీ కాడిట్ కాంపౌండ్ విభాగంలో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎల్వీ రమాదేవి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా గణేష్ మణిరత్నం, కోచ్ కమల్ కిషోర్‌లను ఆమె అభినందించారు.

శ్రీవారి సేవలో భీమవరం డిప్యూటీ కలెక్టర్



ద్వారకాతిరుమలలో స్వామి వారి సన్నిధిలో డిప్యూటీ కలెక్టర్ అఖిల

ద్వారకాతిరుమల : ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల చినవెంకన్న ఆలయాన్ని పశ్చిమగోదావరి జిల్లా (భీమవరం) డిప్యుటీ కలెక్టర్ దేవరకొండ అఖిల శనివారం సాయంత్రం సందర్శించారు. ముందుగా కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసిన ఆమె శ్రీవారు, అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో అర్చకులు, పండితులు ఆమెకు వేద ఆశీర్వచనాన్ని పలికి, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

నిత్యావసరాల పంపిణీ

ఉండి: మొహర్రం పండుగ సందర్భంగా భీమవరం ఇండియన్ బ్యాంక్ మేనేజర్ పున్నం నిశాంత్, సాహితీ దంపతులు శనివారం ఉండి బస్టాండ్ సమీపంలోని మసీదులో ఎస్ఎస్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధి నిశాంత్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ట్రస్ట్ ఏర్పాటు చేశామన్నారు. నిరుపేదలు, నిరాశ్రయులకు ట్రస్ట్ ద్వారా సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పొన్నం శ్రీను, మసీదు గురువు హర్షత్ అహ్మద్, షేక్ బాజీ, షేక్ సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.


శ్రీనివాసరెడ్డికి పరామర్శ



శ్రీనివాసరెడ్డిని పరామర్శిస్తున్న టీటీడీ మాజీ డైరెక్టర్ గోకరాజు రామరాజు

ఆకివీడు: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి శస్త్ర చికిత్స చేయించుకున్న నగర పంచాయతీ చీఫ్‌విప్ పడాల శ్రీనివాసరెడ్డిని టీటీడీ మాజీ డైరెక్టర్ గోకరాజు రామరాజు శనివారం పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నగరపంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, మెప్మా పట్టణ చైర్మన్ మోరా జ్యోతిరెడ్డి, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, మోటుపల్లి గంగాధరరావు, జేఎస్సార్, అంబటి రమేష్, శిరపు శ్రీనివాస్, వల్లూరుపల్లి రవి, ఇంటి సత్యనారాయణ ఉన్నారు. అనంతరం రామరాజు సిద్దాపురం గ్రామంలోని వైసీపీ నాయకుడు ఇందుకూరి బోసురాజు కుటుంబాన్ని పరామర్శించారు.

లీకేజీలతో తాగునీరు వృథా



భీమవరం రిలయన్స్ బంకు వద్ద మెయిన్ పైప్ నుంచి లీక్ అవుతున్న నీరు

భీమవరం (ప్రకాశం చౌక్): పట్టణంలోని చిన రంగనిపాలెం ఓహెచ్ఆర్ నుంచి తాగునీరు సరఫరా చేస్తున్న ప్రధాన పైపులైన్‌కు ఎనిమిది చోట్ల లీకేజీలు ఏర్పడి మంచినీరు వృథాగా పోతున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పైపులైన్‌కు సంబంధించి చిన్న రంగనిపాలెం నుంచి ఆరో వార్డు బొక్కా వారిపాలెం వైపు, అలాగే ఆర్టీసీ డిపో వైపు నుంచి వెళ్లే పైపులైను లీకేజ్ అవుతోంది. సుమారు ఏడాది నుంచి ఈ లీకేజీలు ఉన్నా అధికారులు నిర్లక్ష్యం వల్లే మరమ్మతులకు నోచుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. లీకేజీల కారణంగా నిత్యం వేల లీటర్లు మంచినీరు వృథాగా పోతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైపులైన్ లీకేజీలను అరికట్టి నీరు వృథాగా పోకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత వారిపై ఉంది.

పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

ఎమ్మెల్యే శ్రీనివాస్



భీమవరంలో ఇళ్ల స్థల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్



తాడేరు వంతెన పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

సాక్షి, భీమవరం: పేదలంతా సొంతిల్లు కలిగి ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బృహత్తరమైన ఇళ్ల నిర్మాణం చేపట్టారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో భీమవరం మండలం దిరుసుమర్రు గ్రామానికి చెందిన 39 మంది లబ్ధిదారులకు స్థల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోనికి వచ్చిన వెంటనే నవరత్న పథకాలలో పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు పెద్ద ఎత్తున అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములతోపాటు, వేలాది ఎకరాల భూములను కొనుగోలు చేసి రాష్ట్రంలో 32 లక్షల మందికి పైగా పేదలకు ఇంటి స్థలాలు పంపిణీ చేశారని వివరించారు. గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా స్థలాలు పూడిక చేసి ఇళ్ల నిర్మాణం చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందని అన్నారు. ఇంటి నిర్మాణానికి లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా రూ.1.80 లక్షలు ప్రభుత్వం మంజూరు చేయడమేగాక బ్యాంకుల ద్వారా మరో రూ.35 వేలు రుణం పొందే అవకాశం కల్పించారని చెప్పారు. నూతనంగా పట్టాలు పొందిన లబ్ధిదారులు త్వరితగతిన ఇంటిని నిర్మించుకుని గృహ ప్రవేశాలు చేసుకోవాలని ఆకాంక్షించారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయగా, ప్రస్తుతం జగన్ ప్రభుత్వంలోనే పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ వై.రవికుమార్, డిప్యూటీ తహసీల్దార్ గ్రంధి పవన్ కుమార్, సర్పంచ్ కోళ్ల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వేగంగా వంతెన నిర్మాణ పనులు

భీమవరం(ప్రకాశం చౌక్): తాడేరు వంతెన నిర్మాణ పనులు వేగవంతంగా నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. రూ.2.30 కోట్ల నిధులతో చేపట్టిన ఈ పనులను శనివారం సాయంత్రం ఆయన పరిశీలించారు. పనులు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అతి త్వరలోనే తాడేరు వంతెన పనులు పూర్తవుతాయని, ప్రస్తుతం వంతెన శ్లాబ్ పనులు పూర్తవుతున్నాయని అన్నారు. పనుల నాణ్యతలో రాజీ పడటం లేదని చెప్పారు. అభివృద్ధి అంటే మాటల్లో కాదని చేతల్లో చూపించడమే తన లక్ష్యమని, తాను మొదటిసారి ఎమ్మెల్యేగా పనిచేసినప్పుడు 11 వంతెనలను నిర్మించామని, ఇది 12వ వంతెన అని వివరించారు. ఈ వంతెన 2019 కి ముందే శిథిలావస్థకు చేరుకుందని, అయితే నాటి పాలకులు పట్టించుకోలేదని అన్నారు. తాను రెండోసారి ఎమ్మెల్యే అయిన వెంటనే ఈ రోడ్లో వెళ్తా ఈ వంతెనను పరిశీలించి, కొత్త వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించానని తెలిపారు. అయితే దాదాపుగా తొమ్మిది సార్లు టెండర్లు పిలిచినప్పటికీ కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో, అంచనాలు పెంచి మరోసారి టెండర్ పిలిచామని చెప్పారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బీ డీఈ రామరాజు, వన్ టౌన్ జేసీఎస్ కన్వీనర్ నల్లం రాంబాబు, నామన మహేష్, యర్రంశెట్టి కొండ, మట్టా ఏసు, ఏపీపీ మారిశెట్టి వెంకటేశ్వర్లు, సుంకర చిన్న, నామన నాని, తదితరులు ఉన్నారు.

వర్షపు నీటిని తొలగించాలి

భీమవరం అర్బన్: వర్షాల నేపథ్యంలో ముంపునకు గురైన చేలల్లో నీటిని తొలగించాలని మండల వ్యవసాయాధికారి నిమ్మల శ్రీనివాస్ రైతులకు సూచించారు. అనంతరం వరినాట్లపై లీటర్ నీటికి 2 గ్రాములో చొప్పున కార్బన్‌డిజమ్‌ను పిచికారీ చేయాలని పేర్కొన్నారు.

వ్యక్తి అదృశ్యం

సాక్షి, భీమవరం: నరసాపురం పట్టణానికి చెందిన బొడ్డు శ్రీను కన్పించడం లేదంటూ అతని సోదరుడు బొడ్డు పెద్దిరాజు శనివారం ఫిర్యాదు చేసినట్టు స్థానిక వన్‌టౌన్ ఏఎస్సై కోళ్ల శ్రీనివాసరావు తెలిపారు. శ్రీను గత కొంతకాలంగా భీమవరం పట్టణంలో వడ్డి ఏసురాజు వద్ద వడ్రంగి పనిచేస్తున్నాడు. ఈ నెల 20న ఇంటికి వెళ్లివస్తానని చెప్పి వెళ్లి శ్రీను తిరిగిరాకపోవడంతో పెద్దిరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టామని ఏఎస్సై తెలిపారు.

సీఎం జగన్ పాలన సంక్షేమానికి చిరునామా



ఉండిలో వైఎస్సార్ సీపీలో చేరిన వారితో డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

ఉండి: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ల పాలన ప్రజాసంక్షేమానికి చిరునామా అని ప్రజలు నూటికి నూరుశాతం నమ్మకముంచారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. శనివారం ఉండి చిక్కాల వీరన్న నగర్‌లో టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన సుమారు 50 మంది వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిని పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పీవీఎల్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఎన్నడూ చేకూర్చని లబ్ధిని రాష్ట్ర ప్రజలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేకూర్చారని అన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు అధికారంలో ఉండగా ప్రజలకిచ్చిన వాగ్దానాలన్నింటినీ గాలికొదిలేశారన్నారు. ప్రజలు అడుగుతారేమో? అని పార్టీ అధికారిక వెబ్‌సైట్ నుండి నాటి మేనిఫెస్టోను తొలగించారన్నారు. అలాగే వైఎస్సార్ సీపీలో చేరే ప్రతీ ఒక్కరి సూచనలు, సలహాలతో ఉండిలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరేస్తామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు, ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ సభ్యులు రణస్తుల కనకదుర్గమహంకాళి, ఉపసర్పంచ్ గొట్టుముక్కల కల్యాణ్ వర్మ, కమతం బెనర్జీ, రాష్ట్ర డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, కరిమెరక చంద్రరావు, యేడిద వెంకటేశ్వరరావు, కరిమెరక శివనాగరాజు, గలావిల్లి ధనుంజయ,చెరుకువాడ సర్పంచ్ సాంబశివరావు, బడుగు బాలాజీ, గుండాబత్తుల సుబ్బారావు,అంగర రాంబాబు,రాయి సతీష్,శేషాద్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష విజయవంతం



26వ వార్డులో ధ్రువ పత్రం అందజేస్తున్న భోగయ్య, యుగంధర్ తదితరులు

భీమవరం(ప్రకాశం చౌక్): నెల రోజుల పాటు నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతగా ముగిసింది. పట్టణంలో 39 వార్డుల్లో కార్యక్రమం ప్రారంభించి నాటి నుంచి నిర్విరామంగా కొనసాగింది. శనివారం ఆఖరిరోజు పట్టణంలోని 12, 26, 39 వార్డుల్లో సభలు నిర్వహించారు. 12, 26 వార్డుల్లో వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ తోట భోగయ్య, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కోడే యుగంధర్ లబ్ధిదారులకు వివిధ రకాల సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందుకోలేని వారి కోసం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తీసుకొచ్చి సంక్షేమ పథకాలు అందించడంతోపాటు 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. జగనన్న సురక్ష ద్వారా పథకాలు అర్హులకు నూరుశాతం అందేలా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేశారని తెలిపారు. ఇలాంటి పాలన చూసి ఓర్వలేక పవన్ కళ్యాణ్, చంద్రబాబులకు మరోమారు బుద్ధి చెప్పాడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. భీమవరం నియోజకవర్గాన్ని నాడు, నేడు అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌నే ఇక్కడ ప్రజలు ఎమ్మెల్యేగా మరోసారి కావాలని కోరుకుంటున్నారని చెప్పారు. ఆయా సభల్లో జేసీఎస్ కన్వీనర్లు నల్లం రాంబాబు, చెల్లబోయిన సూర్య ప్రకాష్, గాదిరాజు తాతారాజు, పార్టీ నాయకులు ముల్లి నరసింహమూర్తి, ఎండీ బాషా, గంటా సుందర్‌కుమార్, గనిశెట్టి సీతారామయ్య, కమిల సత్యనారాయణ, గ్రంధి నీలిమ, కొమ్ము ఆదినారాయణ, సుంకర శ్రీనివాస్, పతివాడ శేషు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి చెస్ చాంపియన్‌షిప్ పోటీలు



చెస్ విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: స్థానిక క్లిడ్జ్ ప్లే స్కూల్లో శనివారం జిల్లా చెస్ అసోసియేషన్, అనసూయ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో అండర్–11 బాల, బాలికల జిల్లా స్థాయి చెస్ చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. బాలుర విభాగంలో ఎస్ వరుణ్‌తేజ (ప్రథమ), ఎ.శరణ్ (ద్వితీయ), బాలికల విభాగంలో జి.అన్విక (ప్రథమ, ఎస్ క్రితి (ద్వితీయ) స్థానాల్లో నిలిచారు. విజేతలకు సర్టిఫికెట్స్, జ్ఞాపికలను అందజేశారు. విజేతలు ఆగస్టు 10, 11 తేదీల్లో శ్రీకాకుళంలో నిర్వహించే రాష్ట్రస్థాయి అండర్–11 బాల, బాలికల చెస్ చాంపియన్‌షిప్ పోటీలో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు మాదాసు కిషోర్ తెలిపారు. కార్యక్రమంలో కిడ్జ్ ప్లే స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీలతాదేవి, అల్లు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీఆర్ఎంటీ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



సీఆర్ఎంటీ జిల్లా నూతన కార్యవర్గం

సాక్షి, భీమవరం: పశ్చిమ గోదావరి జిల్లా క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్స్ (సీఆర్ఎంటీ) యూనియన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికై ంది. యూనియన్ ఏర్పాటై పదేళ్లు గడిచిన సందర్భంగా భీమవరంలో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నట్టు రాష్ట్ర యూనియన్ నాయకులు అడిదెల రవీంద్రబాబు, బొక్కా శ్రీనివాస్ విలేకర్లకు తెలిపారు. యూనియన్ గౌరవాధ్యక్షుడిగా కలగా శ్రీనివాస్, అధ్యక్షుడిగా వైఎల్వీ ఆనంద్ (మొగల్తూరు), ఉపాధ్యక్షుడిగా ఎస్ నాగలక్ష్మి, ఎ.వెంకటరమణ (భీమవరం), ప్రధాన కార్యదర్శిగా కడలి నాగ శ్రీనివాస్ (పెంటపాడు), కోశాధికారిగా ఎస్ సూర్యప్రకాష్ (యలమంచిలి), కోకన్వీనర్‌గా పీఎస్‌కే పరమేశ్వరి, జాయింట్ సెక్రటరీలుగా లక్ష్మీనారాయణ, వినయలత, బాలాజీ, మదన్‌లను ఎన్నుకున్నారు.

ఉత్సాహంగా గడపగడపకు మన ప్రభుత్వం



విస్సాకోడేరులో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

పాలకోడేరు: మండలంలోని విస్సాకోడేరులో రెండో సచివాలయ పరిధిలో డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ఆధ్వర్యంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరుగుతూ లబ్ధిదారులను కలిసి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం డీసీసీబీ చైర్మన్ పివిఎల్ నర్సింహరాజు మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడకు వెళ్లినా బాగా ఆదరిస్తున్నారని అన్నారు. జగనన్న పథకాలతో తాము ఆర్థికంగా స్థిర పడ్డామని సంతోషంగా చెబుతున్నారని అన్నారు. ఒకటో తేదీనే పింఛన్ వలంటీర్ ఇంటికి పట్టుకు వచ్చి ఇస్తుంటే, పెద్ద కొడుకు ఇస్తున్నట్లుగా ఛుందని చెప్పారన్నారు. అర్హులైన వారందరికీ చేయూత, చేదోడు, కాపు నేస్తం, జగనన్న విద్యా దీవెన, రైతు భరోసా, ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలం ఇవ్వడమే కాకుండా నిర్మాణ చర్యలు చేపట్టి అన్ని సంక్షేమ పథకాలు అర్హులందరికీ ఇస్తున్నామని పేర్కొన్నారు. అలాగే గ్రామంలోని ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ప్రస్తుతానికి సచివాలయాలనికి కేటాయించిన రూ.20 లక్షల నిధలతో అభివృద్ధి పనులు చేపడతామన్నారు. అలాగే గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను నర్సింహరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు, సర్పంచ్ బొల్లా శ్రీనివాస్, పెన్మత్స శ్రీనివాసరాజు, పిన్నమరాజు పృథ్వీరాజు, దుండి అశోక్ బాబు, గెడ్డం జోషి సహదేవరాజు, సామంతపూడి బాబు, ఎంపీటీసీ సభ్యులు బొల్లం గాంధీ, లక్ష్మీపతి, కందుల నాగరాజు, గంగిరాజు సత్యనారాయణ, పెరుమారు వీరన్న, పేరం శ్రీను, భూపతి రాజు వంశీకృష్ణంరాజు, పెన్మత్స సీతారామరాజు, బొక్కా రాంబాబు, చెల్ల బోయిన పాపారావు , వైస్ ఎంపీపీ ఆదాడ లక్ష్మీ తులసి, సత్యనారాయణ పాల్గొన్నారు.

అపూర్వ కలయిక

పాలకోడేరు: శృంగవృక్షం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదివిన 1984–85 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు శనివారం కలుసుకున్నారు. సుమారు 50 మంది హాజరై ఆనాటి స్మృతులను పంచుకున్నారు. కార్యక్రమంలో గులిపల్లి సత్యనారాయణ, పూడివలస సత్యనారాయణ, పాలా శ్రీనివాసరావు, పాలా దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. రెండోరోజు ఆదివారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.



1984-85 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు

పేకాడుతున్న నలుగురి అరెస్ట్

పాలకోడేరు: పేకాడుతున్నారన్న సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి నలుగురు జూదరులను అదుపులోకి తీసుకున్నారు. మోగల్లు శివారులో పేకాట ఆడుతుండగా శనివారం స్థావరంపై దాడి చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 6 సెల్ ఫోన్లు, రూ.25,500 నగదు స్వాధీన పరుచుకున్నామని ఎస్సై నాళం శ్రీనివాసరావు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామన్నారు.

కంటి సంరక్షణపై శ్రద్ధ అవసరం



ఎస్ఆర్‌కేఆర్ కళాశాలలో కంటి పరీక్ష చేస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: కంటి సంరక్షణ పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నేత్ర వైద్యురాలు లక్ష్మీప్రసన్న అన్నారు. శనివారం భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో చినఅమిరం గ్రామ ప్రజలకు ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో ఆమె మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం జగపతిరాజు మాట్లాడుతూ కళాశాల వ్యవస్థాపకుడు సాగి రామకృష్ణంరాజు జయంతి సందర్భంగా కళాశాల అసోసియేషన్, ప్రసాద్ అండ్ కో సంయుక్తంగా చినఅమిరంలో సేవా కార్యక్రమాల్లో భాగంగా గ్రామస్తులకు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటుచేశామన్నారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షుడు సాగి విఠల్‌రంగరాజు, వైస్ ప్రిన్సిపాల్ కేవీ మురళీకృష్ణంరాజు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆర్ కృష్ణ చైతన్య, కేఎన్వీ సత్యనారాయణ పాల్గొన్నారు.

కంటి వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

భీమవరం అర్బన్: కళ్లకు సోకే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి, వైద్యం చేయించుకోవాలని పీహెచ్‌సీ వైద్యాధికారిని సీహెచ్ ధనలక్ష్మి సూచించారు. భీమవరం మండలం గొల్లవానితిప్పలో కొప్పర్తి వీరాస్వామి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమం చేపట్టారు. ఆప్తామిక్ అధికారి బి.రామకృష్ణ 220 మందిని పరీక్షించి, ఇందులో 25 మందికి కంట్లో శుక్లాలు ఉన్నట్టు గుర్తించారు. వీరిని శస్త్ర చికిత్స కోసం ఏలూరులోని శంకర్ నేత్రాలయాకు పంపించామని, మిగిలిన వారికి మందులు పంపిణీ చేశామని చెప్పా రు. వైద్యాధికారిని ధనలక్ష్మి మాట్లాడుతూ 50 సంవత్సరాలు పైబడిన వారు తప్పకుండా తరచూ కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు ద్వారా ఉచితంగా కళ్ల జోళ్లు, మందులు ఇస్తున్నామని చెప్పారు. సీహెచ్ఓ బాలామణి, పీహెచ్ఎన్ పుష్ప, ఎంపీహెచ్ఓ కె.అప్పారావు, పి.నాగరాజు పాల్గొన్నారు.

వెంకన్నకు ఊంజల్ సేవ

కాళ్ల: మండలంలోని కాళ్లకూరు శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఊంజల్ సేవా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శనివారం శ్రావణ ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీ స్వామివారికి సహస్ర దీపాలంకరణ సేవ ఏర్పాటు చేశారు. అదేవిధంగా స్వామివారికి అష్టోత్తర శతనామార్చన, ఊంజల్ సేవ(డోలోత్సవం) ఘనంగా నిర్వహించారు. స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు.

వలంటీర్ చొరవతో మనవరాలికి పింఛన్



మా వలంటీర్ వచ్చిన తరువాత నా మనుమరాలికి పింఛన్ వస్తుంది. మానసిక వికలాంగురాలైన నా మనుమరాలు మద్ది కృపామణికి ఎనిమిదేళ్లు వచ్చాయి. తల్లిదండ్రులు వదిలి వేయడంతో బాలిక నా వద్దే జీవిస్తుంది. వృద్ధురాలిగా నాకు భారమైనప్పటికీ అభం శుభం తెలియని మనిషిని రోడ్డున పడకుండా కన్నప్రేమ బంధంతో పెంచుతున్నాను. జగన్ మనువడు వచ్చిన తరువాత పింఛన్ వస్తుందని చెప్పి మా వలంటీరు కలంగి మాధురి మా ఇంటికి వచ్చి దరఖాస్తు పూర్తి చేసి పింఛన్‌ను ఇంటికి పట్టుకొని వచ్చి ఇస్తుంది. రూపాయి ఆశించకుండా సేవలందిస్తున్న మా వలంటీర్ మాకు దైవం

– సారమ్మ, మాదివాడ

ఆదిలక్ష్మి అమ్మవారి హుండీ ఆదాయం లెక్కింపు

భీమవరం(ప్రకాశం చౌక్): భీమవరం గునుపూడి గ్రామ దేవత ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, పోలేరమ్మవారి హుండీ ఆదాయం రూ.74,557 లభించినట్టు ఆలయ కార్యనిర్వాహణాధికారి జి.నాగ సీతారామరాజు తెలిపారు. గత ఏడు నెలల కాలంలో భక్తులు అమ్మవారికి హుండీలో సమర్పించిన కానుకలను లెక్కించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

వడ్డిగూడెంలో చెత్త తొలగింపు

వీరవాసరం: పారిశుధ్యం సక్రమ నిర్వహణకు సహకరించాలని వడ్డిగూడెం సర్పంచ్ సైదు శ్రీనివాస్ ప్రజలను కోరారు. వడ్డిగూడెం గ్రామంలో పెరుకుపోయిన చెత్త తొలగింపును పొక్లెయిన్‌తో శనివారం చేపట్టారు. పరిసరాలను పరిశుభ్రం చేసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని, వర్షాకాలంలో అనారోగ్య సమస్యలు తలెత్తకుండా పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్టు శ్రీనివాస్ తెలిపారు.

ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శుల నియామకం



పవన్‌కుమార్‌ను సత్కరిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం/భీమవరం అర్బన్: ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులను నియమిస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొనకళ్ల హరనాథ్ నియమక ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా అధ్యక్షుడిగా గమిని పవన్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా పత్రిపాటి బాల బాలాజీ సత్యనారాయణ గుప్తా (శ్రీను) నియమితులయ్యారు. వీరిని శనివారం ఘనంగా సత్కరించారు. అధ్యక్ష, కార్యదర్శుల ప్రమాణస్వీకారం అనంతరం మిగిలిన కార్యవర్గం నియామకం ఉంటుందని తెలిపారు.